# సిరిసిల్ల తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సంబరాలు





జనవహిణి బ్యూరో భానుబాబు :- ఆంధ్రప్రదేశ్ శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంను హర్షిస్తూ తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ కార్యాలయంలో ఇంచార్జ్ ఆవునూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మకమైన విజయం సాధించడం గొప్ప విషయం అని ఐదేళ్ల అవినీతి అక్రమాల ప్రభుత్వానికి అవినీతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దిమ్మతిరిగే తీర్పును ప్రజలు ఇచ్చారని నేటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా పరిపాలన సాగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కోలుకోలేని విధంగా ప్రజలు గుణపాఠం చెప్పటం ఆయన అసమర్థత పరిపాలనకు ఓ నిదర్శనం అని అన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్,కరీంనగర్ పార్లమెంటు ఉపాధ్యక్షులు మచ్చ అంజనేయులు,రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి దామెర సత్యం,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మ్యాన వెంకటేశం,టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి,కడారి రాంరెడ్డి,బింగివెంకటేశంగుజ్జెఅశోక్,శ్యాగప్రశాంత్,దత్తాద్రి,లక్ష్మణ్, సత్తయ్య,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశమే హద్దులుగా మెడలు పట్టించుకోని అధికారులు



పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్పూర్ లో ఆకాశమే హద్దులుగా బిల్డర్లు జి ప్లస్ టు కాకుండా యదచంగా అక్కడ ఏ మాత్రం అధికారులకు భయపడకుండా అధికారుల్ని తొత్తులుగా మార్చుకుంటూ వారి ఇష్టానుసారంగా నాలుగు ఐదు ఆరు బిల్డింగ్ నిర్మాణాలకు చేపట్టిన పట్టించుకోని ఈవో పట్టించుకోని ఎమ్మార్వో డిఆర్ఓ ఆర్డిఓ అధికారులు పట్టించిన దాఖలు లేవు కాబట్టి స్వయంగా కలెక్టర్ డిఆర్ఓ ఆర్డిఓ పట్టించుకోని వెంటనే ఆ నిర్మాణాలను తొలగించాలని కలెక్టర్కి తెలియపరుస్తున్నాను పూర్తి వివరాలతో కలెక్టర్కు ఇలాంటి అక్రమ నిర్మాలను ప్రోత్సహించిన అధికారులు వెంటనే సస్పెండ్ చేసి ఆ నిర్మాణం కూల్చివేయాలని ఇక్కడి ప్రజలు తెలియజేస్తున్నారు అక్రమాలపై ఉక్కు పదం విధించాలని ప్రజలు కలెక్టర్కు విన్నవిస్తున్నారు తక్షణమే చర్య తీసుకోవాలని వారు కోరడం జరిగింది దీనిపై కలెక్టర్ స్పందించి డిఆర్ఓ ఆర్డిఓ వెంటనే చర్య తీసుకోవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు బిల్డర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ విషయాలు డిఆర్ఓకు ఆర్డిఓకు కలెక్టర్కు తెలియకపోవడం బాధాకరమని వారు అన్నారు లోకల్ లో ఉన్న రాజకీయ నాయకులు ఎమ్మార్వోలు ఏఈ అందరు సొమ్ము చేసుకుంటున్నారు కాబట్టి వీరందరిపై తగుచేరి తీసుకోవాలని కలెక్టర్ ను కోరడం జరుగుతుంది కలెక్టర్ తక్షణమే చర్య తీసుకోవాలని ఇక్కడి ప్రజలు తెలపడం జరిగింది.



# రామగిరి మండల కార్పెంటర్ అసోసియేషన్ సమావేశం



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగిరి మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఐలపురం బ్రహ్మాచారి ఆధ్వర్యంలో గురువారం కార్పెంటర్ అసోసియేషన్ సమావేశం జరిగినది.ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో కార్పెంటర్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు.బిల్డర్స్ ఇతర రాష్ట్రాల కెళ్ళి తీసుకువచ్చిన కార్పెంటర్ల వల్ల మాకు ఉపాధి లేక కొట్టుమిట్టాడుతున్నామన్నారు. పుట్టి పెరిగిన ఊరిలో పని లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లేబర్ కార్డు లేని కార్మికులకు తక్షణమే కార్డ్స్ తీసుకోవాలన్నారు.కార్డు వల్ల వచ్చే సంక్షేమ పథకాలను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో కార్పెంటర్ మండల అధ్యక్షుడు లక్కేపురం శ్రీనివాస్,సదానందం,భాస్కర్,శ్రీనివాస్ శివమణి,నరేంద్ర చారి,రమేష్,తదితర కార్మికులు పాల్గొన్నారు.

# మొదలైన బడి బాట కార్యక్రమము




బషీరాబాద్ మండల జూన్ 06 జనవాహిని న్యూస్ ప్రతినిధి :- వేసవి కాలం సెలవులు ముగిసి పోయాయని మళ్ళీ బడి ఈడు పిల్లలు అందరూ పాఠశాలకు రావాలని ఈ రోజు బషీరాబాద్ మండలంలోని బహదూర్పూర్ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట"కార్యక్రమాన్ని నిర్వహించారు.దీంట్లో భాగంగా ఈరోజు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో వివరాలను చర్చించి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ర్యాలీగా నిర్వహించి గ్రామంలో ఉన్నటువంటి బడి ఈడు పిల్లలను




ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా అలాగే ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యను అందిస్తారని వారికి ప్రభుత్వ పరంగా లభించే సౌకర్యాలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటమ్మ,ఉపాధ్యాయులు శ్రీనివాస్,విద్యార్థులతల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలి



- నేటి నుంచి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభం.
- చిగురుమామిడి మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి.

జనవహిణి చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 06 :- బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని చిగురు మామిడి మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి అన్నారు.చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.అంబేద్కర్ కూడలి వద్ద ర్యాలీ నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఈనెల 06 తేదీ నుండి 19వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యాబోధన జరుగుతుందని తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లల్ని చేర్పించాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ కమిటీలు,యువజన సంఘాలు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు,ఉపాధ్యాయులు కానుగంటి రాజమౌళి,శ్యామయ్య,జ్యోష్ణ శంకరమ్మ,ప్రతిమ,ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం,రవీందర్,జ్యోతి,సరోజన,షబానా అజ్మీ,అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల పోరాట యోధుల స్ఫూర్తి ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని రూపొందించాలి - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లా నరేష్



జనవహిణి చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 05 :- పీడిత వర్గాల యోధుల పోరాట స్ఫూర్తి ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని రూపొందించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లా నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధర్మ సమాజ్ పార్టీ నమూనా చిత్రం ప్రతిపాదన చేస్తూ బుధవారం నాడు చిగురుమామిడి డిప్యూటీ తహసీల్దార్ పార్థసారథికి వినతిపత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఉస్మానియా యూనివర్సిటీ, సర్వాయి పాపన్న గౌడ్, పండగ సాయన్న,సమ్మక్క సారలక్కల చిత్రాలను రాష్ట్ర ప్రభుత్వ లోగోలో ఉంచాలని విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 93 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీల పోరాటయోధుల స్ఫూర్తిని చాటేలా రాష్ట్ర చిహ్నాన్ని రూపొందించాలని దానికి విరుద్ధంగా రూపొందిస్తే ఊరుకునేది లేదని అన్నారు.వారి పోరాట స్ఫూర్తి తెలంగాణ

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



జనవహిణి బ్యూరో భానుబాబు :- హైదరాబాద్ లోని సీఎం నివాసంలో వరంగల్ లోక్ సభ స్థానం నుండి భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య మరియు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలంగాణ పిసిసి అధ్యక్షులు,



ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి భారీ మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్యకి శుభాకాంక్షలు తెలిపారు.వీరితో మంత్రులు ,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమూల రేవంత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన సిపిఐ ప్రతినిధి బృందం



జనవహిణి బ్యూరో భానుబాబు :- హైదరాబాద్: తెలంగాణలో బిఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం జరిగినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది స్థానాలను మిత్రపక్షాల మద్దతుతో గెలిచిన సందర్భంగా, అదే విధంగా దేశంలో నరేంద్ర మోడీ అధికారానికి సవాలు విసురుతూ ఇండియా కూటమి గణనీయమైన స్థానాలు గెలుచుకున్న తరుణంలో లితెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేసినసిపిఐ ప్రతినిధి బృందం.అభినందనలు తెలిపిన వారిలో లిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చడ వెంకట్ రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్యపద్మ,ఈటీహానరసింహారావు.

# మెరుగైన వైద్య సేవలు అందించండి

## వైద్యులకు సూచించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జూన్ 05 :- జర్నలిస్ట్ సైమన్ కు మెరుగైన వైద్యం అందించాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వైద్యులకు సూచించారు.తెలుగు ప్రభ రిపోర్టర్ సైమన్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయాన్ని పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఆయన నివాసంలో కలిసి వైద్యం కోసం సహకార అందించాలని ఎమ్మెల్యేకు వివరించారు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఆసుపత్రికి వచ్చి సైమన్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా తీశారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు వైద్యం కోసం తన వంతు తక్షణ సహాయంగా నగదు అందించారు.వైద్యం పూర్తయిన తర్వాత సీఎం సహాయనిధి నుంచి పూర్తిస్థాయి డబ్బులు వచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా కలిసి మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ నాయకులు వడ్డే హన్మంతు ఉన్నారు.

# నీట్ ఫలితాల్లో బీసీ గురుకుల విద్యార్థుల ప్రభంజనం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు - మంత్రి పొన్నం ప్రభాకర్



- ఉత్తీర్ణత సాధించిన 135మంది విద్యార్థులు, వారిలో 120మంది అమ్మాయిలు,15అబ్బాయిలు.విద్యార్థను అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

జనవహిణి బ్యూరో భానుబాబు :-మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల సంస్థ విద్యార్థులు ఈ ఏడాది నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి రికార్డు సృష్టించారు. 171 మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా వారిలో 135 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఇందులో 120 మంది బాలికలు, 15 మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. ఏడుగురు అమ్మాయిలు, ఏడుగురుహౌఅబ్బాయిలు 400లకు పైగా మార్కులు సాధించారు. అబ్బాయిల్లో %వీ%. చందు - 680 (33-ర్యాంక్)ఎస్. వినీత్ రెడ్డి - 652హౌ(3410-ర్యాంక్),హౌకె. రమేష్ - 630హౌ(22,083-ర్యాంక్)ఎం. లక్ష్మణ్ - 498, టి.పవన్ - 473మార్కులుసాధించగాహౌఅమ్మాయిల్లోహౌం. మానస (488), బి. రిషిత (437), బి. నాగలక్ష్మి (433), పి. సుస్మిత(429), బి. హర్షిత(424) బి. అనుషహౌ(419), ఎం. స్ఫూర్తి (394),హౌంబిబిఎస్ కు అర్హత సాధించారు. మరో 25మందిహౌబిడిఎస్ కోర్సులో చేరేందుకు అర్హత సాధించారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను , బోధనా సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.. ఇప్పటికే గురుకులాలు గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లిస్తున్నామని వారికి గురుకులాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇప్పటికే బీసీ గురుకులాలను సొంత భవనాలు నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వాటి పనులు కూడా ప్రారంభం కానున్నట్లు తెలిపారు. మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, బోధన సిబ్బందికి మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఐఏఎస్ , బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, ఐ ఎఫ్ ఎస్. అభినందించారు.